RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com




సంపుటి : 02 | సంచిక : 325 | 16 శుక్రవారం అక్టోబరు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

# మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది

## విజయవాడలో జాతీయ సరస్ మేళా ప్రారంభం

- మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము - మహిళా సాధికారతకు 650 ప్రదర్శన శాలలు
- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు తేవాలి: చంద్రబాబు




**విజయవాడ, అక్టోబర్ 15 రాజధాని వాయిస్: :** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమైన విజయవాడలో జాతీయ సరస్ మేళా--2026 ఘనంగా ప్రారంభమైంది. పున్నమి ఘాట్ వేదికగా నిర్వహిస్తున్న ఈ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడం, స్వయం సహాయక సంఘాల సభ్యులకు విస్తృత మార్కెట్ అవకాశాలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఈ మేళా వేదికగా నిలిచింది. కార్యక్రమానికి వచ్చిన రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. అనంతరం వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలతో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి బృంద చిత్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - మిగతా 2లో..

# సీట్ల లెక్క తేలింది




**అమరావతి, అక్టోబర్ 15రాజధాని వాయిస్: :** పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ సుహృద్భావ వాతావరణంలో ముగిసింది. సుదీర్ఘ చర్చల తర్వాత మూడు పార్టీలూ ఒక అంగీకారానికి వచ్చాయి. తెదేపా, జనసేన మధ్య చర్చల్లో మొదట్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడినా.. చివరకు రెండు పార్టీలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో చర్చలు కొలిక్కి తెచ్చాయి. క్షేత్రస్థాయిలో పార్టీల నాయకులు, కార్యకర్తల ఆకాంక్షల్ని గౌరవిస్తూ తెదేపా, జనసేన, భాజపా సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేశాయి. ఏ పార్టీ ఎక్కడి నుంచి పోటీ చేసేదీ గురువారం రాత్రి ప్రకటించాయి.

17 నగరపాలక సంస్థల మేయర్ పీఠాలకుగానూ తెదేపా 11, జనసేన 4, భాజపా 2 చోట్ల పోటీపడతాయి. మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఛైర్‌పర్సన్ పదవులకు తెదేపా 78 చోట్ల, జనసేన 21, భాజపా 7 స్థానాల్లో పోటీ చేస్తాయి. మొత్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో తెదేపా 89, జనసేన 25, భాజపా 9 చోట్ల పోటీ చేయనున్నాయి. మొత్తం స్థానాల్లో జనసేనకు 20.33%, భాజపాకి 7.32% కేటాయించారు. మేయర్/ ఛైర్మన్‌గా ఒక పార్టీ వారుంటే, డిప్యూటీ మేయర్/ వైస్ ఛైర్మన్ పోస్టును మరో పార్టీకి ఇచ్చేలా సర్దుబాటు చేసుకునే అవకాశముంది.

కార్యకర్తల ఆకాంక్షల్ని గౌరవిస్తూ: పట్టణ స్థానిక సంస్థల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి పార్టీల కీలక నేతల మధ్య సోమవారం నుంచి నాలుగు రోజులపాటు విస్తృత చర్చలు జరిగాయి. ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న విషయంలో తెదేపా, జనసేన మధ్య చర్చల్లో కొంత పీటముడి పడింది. జనసేన ఎక్కువ స్థానాలు కోరడం, వివిధ సమీకరణాల దృష్ట్యా అన్ని కేటాయించలేమని తెదేపా చెప్పడంతో కొంత ప్రతిష్టంభన నెలకొంది. - మిగతా 2లో..

# 3 రోజుల్లో నిర్ణయం తీసుకోండి

**అమరావతి, రాజధాని వాయిస్ :** మున్సిపల్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు స్థానికంగా నామినేషన్లు దాఖలు చేయలేని పరిస్థితులు ఎదురైతే, జిల్లా కలెక్టర్ లేదా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు అవకా శం కల్పించాలని కోరుతూ ఎన్నికల అధికారులకు వినతిపత్రం సమర్పించవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వినతిపై మూడు రోజుల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది. వైఎస్సార్‌సిపి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసేందుకు వీలుగా రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయం లేదా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో తగిన ఏర్పాట్లు చేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ వైఎస్సాఆర్‌సిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థానికంగా నామినేషన్లు దాఖలు చేయడానికి పరిస్థితులు అనుకూలంగా లేని అభ్యర్థులకు జిల్లా స్థాయిలో నామినేషన్లు వేసే వెసులుబాటు కల్పించాలని పిటిషన్‌లో కోరారు. ఈ వ్యాజ్యంపై బుధవారం వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. గురువారం ఉదయం నిర్ణయాన్ని వెలువరిస్తూ, స్థానికంగా నామినేషన్ దాఖలు చేయలేని అభ్యర్థులు కలెక్టర్ లేదా జిల్లా ఎన్నిక ల అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పిస్తే, దానిపై మూడు రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం అధికారు లను ఆదేశించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే అభ్యర్థులు తమ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరేందుకు అవకాశం ఏర్పడింది.




# 'సచివాలయ' ఉద్యోగుల సమస్యలపై జిల్లా కమిటీలు

**అమరావతి, అక్టోబర్ 15 రాజధాని వాయిస్:** స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించ డంతోపాటు మరణించిన ఉద్యోగుల కుటుంబా లకు అందాల్సిన ప్రయోజనాలను మూడు నెలల్లోగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం సర్క్యులర్ జారీ చేశారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగుల విభాగం అధికారి కన్వీనర్‌గా, జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధిపతులతో పాటు జిల్లా ఖజానా అధికారి కమిటీలో సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో సోమవారం సమావేశం నిర్వహిం చాలి. ఉద్యోగుల ఫిర్యాదులను తప్పనిసరిగా నమోదు చేసి, వీలైనంత వరకు అదే సమావేశంలో పరిష్కరించాలి. మిగిలిన సమస్యలను తదుపరి సమావేశం నాటికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. గత సమావేశాల్లోని ఫిర్యాదులపై చర్యల నివేదికలను సమీక్షించాలని పేర్కొన్నారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు మూడు నెలల్లోగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

## మద్యం రవాణా టెండర్ల కేసు.. రెండోరోజు కారుమూరి సునీల్ విచారణ



**హైదరాబాద్, అక్టోబర్ 15 రాజధాని వాయిస్ :** ఏపీలో మద్యం రవాణా టెండర్లలో అక్రమాల కేసులో కారుమూరి సునీల్‌కుమార్ సిట్ విచారణ రెండో రోజు కొనసాగింది. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో ఉన్న సునీల్‌ను ఏపీ సీఐడీ, సిట్ అధికారులు 4 గంటలపాటు ప్రశ్నించారు. మద్యం రవాణా టెండర్ల కేటాయింపుల్లో నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై ఆరా తీసినట్లు సమాచారం. టెండర్ల ప్రక్రియలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారనే కోణంలో విచారించారు. అదేవిధంగా టెండర్ల వ్యవహారంలో తెరవెనుక ఆర్థిక లావాదేవీల ఆరోపణలపై ప్రశ్నించారు. అక్రమాల వెనుక ఎవరెవరి ప్రయోజనాలు ఉన్నాయనే అంశంపై ఆరా తీశారు. సునీల్‌ను రెండు రోజుల సిట్ కస్టడీకి విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే.

## నిరసనలకు సిద్ధమైన సీజేపీ.. నియంత్రణకు పోలీసులు రెడీ!



సీఈసీ రాజీనామా, సర్ ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 16న దిల్లీలోని కనాట్‌ప్లేస్‌లో నిరసనలకు సీజేపీ సిద్ధమవుతోంది. దీంతో వీటిని అడ్డుకోవాలని దాఖలైన పిటిషన్లను విచారించిన దిల్లీ హైకోర్టు.. అందుకు నిరాకరించింది. కనాట్‌ప్లేస్‌లో జరిగే ఆందోళనల వల్ల స్థానిక వ్యాపారులకు, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని పోలీసులు పేర్కొనగా.. ఈ విషయాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. దేశభక్తులంతా శుక్రవారం (16వ తేదీన) త్రివర్ణ పతాకాలు చేత పట్టుకొని దిల్లీలోని కనాట్‌ప్లేస్ వద్ద గల సెంట్రల్ పార్క్‌కు రావాలని దీప్కే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కనాట్‌ప్లేస్ ప్రాంతానికి చెందిన ఓ వీధి వ్యాపారి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పరిసర ప్రాంతాల్లో ఆంక్షల కారణంగా కీలకమైన పండగ వేళల్లో తాము ఉపాధి కోల్పోవాల్సి వస్తోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నిరసనలను నియంత్రించేలా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. మరోవైపు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కూడా కీలక చర్యలకు ఉపక్రమించింది. నిర్వహణ కారణాలతో అక్టోబర్ 16, 17 తేదీల్లో సెంట్రల్ పార్కును మూసివేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇలా ఓవైపు నిరసనలకు సీజేపీ సిద్ధం అవుతుండగా.. ఆ ప్రాంతంలో వీధి వ్యాపారులకు నష్టం లేకుండా చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు.

# మహిళా శక్తితోనే వికసిత భారత్ సాధ్యం

## మహిళలు మార్కెట్‌కు వెళ్లేవారే కాదు.. మార్కెట్‌ను సృష్టించేవారిగా ఎదగాలి: పెమ్మసాని



**విజయవాడ, రాజధాని వాయిస్:** మహిళా శక్తిని ఆర్థిక శక్తిగా మార్చ డం ద్వారా వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు .గ్రామీణ మహిళలకు సరైన అవకాశాలు, శిక్షణ, ఆర్థిక సహకారం అందిస్తే వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించగలరని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న ఆరు కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఇప్పటికే సుమారు మూడున్నర కోట్ల మంది మహిళలు లక్ష్యాన్ని చేరుకున్నారని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పెమ్మసాని పేర్కొన్నారు. ఒకప్పుడు బ్యాంకు గుమ్మం తొక్కడానికే భయపడిన గ్రామీణ మహిళలు నేడు బ్యాంకింగ్ వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారని అన్నారు. 2014లో సుమారు రూ.23 వేల కోట్లుగా ఉన్న మహిళా సంఘాల వార్షిక రుణ లావాదేవీలు భారీగా పెరిగాయని, ఇప్పటివరకు సుమారు రూ.13 లక్షల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణాలపై ప్రాసెసింగ్, తనిఖీ, డాక్యుమెంటేషన్ వంటి ఛార్జీలను రద్దు చేయడం ద్వారా ఒక్కో సంఘానికి సుమారు రూ.33 వేల వరకు ఆదా అయ్యే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించిందన్నారు. గతంలో ఢిల్లీకి పరిమితమైన జాతీయ సరస్ మేళాను విజయవాడలో నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.

# లాడ్జిలో భార్యను హత్య చేసిన భర్త

**అన్నమయ్య అక్టోబర్ 15రాజధాని వాయిస్: :** అన్నమయ్య జిల్లాలోని ఓ ప్రైవేటు లాడ్జిలో దారుణ హత్య ఘటన వెలుగులోకి వచ్చింది. భార్యను బీరు సీసాతో తలపై కొట్టి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భర్త నవీద్ భాష పోలీసుల ఎదుట లొంగిపోయాడు. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. లాడ్జిలో భార్యాభర్తల మధ్య ఏం జరిగిందనే అంశంపై స్థానికంగా చర్చ మొదలైంది. ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి ప్రాథమిక వివరాలు సేకరించారు. ఈ ఘటనతో లాడ్జి పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. కుటుంబ కలహాలా, ఇతర వ్యక్తిగత కారణాలా అనే విషయాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. హత్యకు దారితీసిన పరిస్థితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలు కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా ముళబాగల్‌కు చెందిన మహిళగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. భర్త నవీద్ భాషతో కలిసి ఆమె లాడ్జికి వచ్చినట్లు తెలుస్తోంది. అక్కడే ఇద్దరి మధ్య ఏదైనా వివాదం తలెత్తిందా, ఘటనకు ముందు వారి మధ్య జరిగిన పరిణామా లేమిటనే కోణంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. బీరు సీసాతో తలపై దాడి చేయడంతో మహిళ ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, దాడి జరిగిన క్రమం, మరణానికి దారితీసిన పరిస్థితులు అధికారిక దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతోపాటు ఆమెకు సంబంధించిన ఇతర వివరాలను నిర్ధారించే ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తోంది. భార్యను హత్య చేసిన అనంత రం నవీద్ భాష అన్నమయ్య జిల్లా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. పోలీసుల ఎదుట లొంగిపోవడంతో ఈ ఘటనకు సంబంధించిన దర్యాప్తు మరింత వేగవంతమైంది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. హత్య జరిగిన సమయంలో లాడ్జిలో ఎవరు ఉన్నారు, ఘటనకు ముందు భార్యాభర్తల మధ్య ఏమైనా గొడవ జరిగిందా, నిందితుడు హత్యకు పాల్పడటానికి కారణాలేమిటి అనే అంశాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

నిందితుడి వాంగ్మూలంతోపాటు ఇతర ఆధారాలను పరిశీలించి ఘటనకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించేందుకు ప్రయత్నిస్తున్నా రు. నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న బీరు సీసా సహా ఇతర ఆధారాలను సేకరించే ప్రక్రియ కూడా దర్యాప్తులో కీలకంగా మారనుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. లాడ్జిలోని గదిని, అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నారు. ఘటన జరిగిన సమయం, భార్యాభర్తలు లాడ్జికి వచ్చిన వివరాలు, అక్కడి నుంచి ఎవరైనా బయటకు వెళ్లారా అనే అంశాలను తెలుసుకునేందుకు సంబంధిత సమాచారాన్ని పరిశీలించే అవకాశం ఉంది. హత్యకు ముందు జరిగిన పరిణామాలను నిర్ధారించేందుకు అందుబాటులో ఉన్న సాక్ష్యాలను, సంబంధిత వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితుడిని విచారించి హత్యకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం కొనసాగుతోంది. కేసు దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ప్రాణాలు తీసే స్థాయికి చేరడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. వ్యక్తిగత వివాదాలు తలెత్తినప్పుడు హింసకు పాల్పడకుండా చట్టబద్ధమైన మార్గాలను ఆశ్రయించాల్సిన అవసరం ఉంది. అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనలో అసలు కారణాలు పోలీసుల విచారణ పూర్తయిన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉండగా, మృతురాలి గుర్తింపు, కుటుంబ నేపథ్యం, ఘటనకు దారితీసిన పరిస్థితులపై అధికారులు మరింత సమాచారం సేకరిస్తున్నారు. ఈ కేసులో సాక్ష్యాధారాల ఆధారంగా విచారణ కొనసాగనుంది. హత్యకు గల కారణాలపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

# సీట్ల లేక్క తేలింది

దీన్ని సామరస్య వాతావరణంలో ఎలా కొలిక్కి తెస్తారన్న ఉత్కంఠ రెండు పార్టీల శ్రేణుల్లోనూ కొనసాగింది. సోమవారం నుంచి బుధవారం వరకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన, భాజపా నేతలు.. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో తెదేపా నేతలు చర్చించారు. బుధవారం ముఖ్యమంత్రితో జనసేన నేతల భేటీలో సీట్ల సర్దుబాటుపై దాదాపుగా ఒక అవగాహన కుదిరింది. దానికి కొనసాగింపుగా గురువారం సీఎంతో జనసేన, భాజపా నేతలు జరిపిన చర్చల్లో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. ఉదాహరణకు పెద్దాపురం మున్సిపాలిటీని జనసేనకు కేటాయిస్తారన్న సంకేతాలు రావడంతో అక్కడ తెదేపా కార్యకర్తల నుంచి తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. వారి ఆకాంక్షల్ని అర్థం చేసుకుని పెద్దాపురం స్థానంలో తెదేపా పోటీకి జనసేన అంగీకరించింది.

ఏలూరు మేయర్ పదవిని జనసేన కోరింది. అక్కడ తెదేపా శ్రేణుల నుంచి కొంత వ్యతిరేకత వచ్చినా.. పార్టీ నాయకత్వం వారికి సర్దిచెప్పి జనసేన పోటీకి మార్గం సుగమం చేసింది.

నేటి నుంచి అభ్యర్థుల ప్రకటన

కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీలు, నగరపంచాయతీల ఛైర్మన్ పోస్టులకు కూటమి పార్టీల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా దాదాపు కొలిక్కి వచ్చింది. శుక్రవారం నుంచి అభ్యర్థుల్ని ప్రకటించనున్నారు. కార్పొరేటర్, కౌన్సిలర్ పోస్టులకు అభ్యర్థుల్ని జిల్లాల్లోనే ఖరారు చేసి, అక్కడే ప్రకటిస్తారు.

**డివిజన్లు, వార్డులపై ముమ్మరంగా చర్చలు**

మరోవైపు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో డివిజన్లు, వార్డుల సర్దుబాటుపై జిల్లాల్లో మూడు పార్టీల మధ్య ముమ్మర కసరత్తు జరుగుతోంది. తెదేపా, జనసేన, భాజపాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు. శుక్ర, శనివారాల్లో ఆ పక్రియ కొలిక్కి రానుంది.

**కార్పొరేషన్లలో కూటమి పార్టీలు పోటీ చేసే స్థానాలు..**

తెదేపా: విజయనగరం, విశాఖపట్నం, మచిలీపట్నం, మంగళగిరి–తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి, చిత్తూరు.

జనసేన: శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ

భాజపా: రాజమహేంద్రవరం, అనంతపురం

# టీడీపీలో చేరిన 35 వైకాపా కుటుంబాలు

**శ్రీకాకుళం రాజధాని వాయిస్ :** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. కోటబొమ్మాళి మండలం మహాసభపేట పంచాయతీ పరిధిలోని బోరుమజ్జిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నిమ్మాడలోని తన శిబిర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారాలు చూపే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం లభించిందని అచ్చెన్నాయుడు అన్నారు. బోరుమజ్జిపాలెం గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే స్వయంగా గ్రామానికి వచ్చి ప్రజలను కలుసుకుంటానని, అక్కడి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతానని తెలిపారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అంశాలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను అధిగమిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు



సక్రమంగా అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారికి ప్రయోజనాలు అందేలా సహకరించాలని కోరారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పునరుద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. పార్టీలోని నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. బోరుమజ్జిపాలెం గ్రామానికి చెందిన 35 కుటుంబాల చేరికతో టెక్కలి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

# కనకదుర్గమ్మకు రూ.75 లక్షల స్వర్ణ కిరీటం



**విజయవాడ రాజధాని వాయిస్:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదు ర్గమ్మకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీ కానుక అందింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన భక్తుడు సుమారు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటాన్ని అమ్మవారికి సమర్పించారు. భక్తితో తయారు చేయించిన ఈ కిరీటాన్ని నవరాత్రుల వేళ ఆలయానికి అందించడం విశేషంగా నిలిచింది. దుర్గమ్మపై తమకున్న విశ్వాసం, భక్తిని చాటుకునేందుకు భక్తులు వివిధ రూపాల్లో కానుకలు సమర్పిస్తుంటారు. ఈ క్రమంలో బంగారంతో రూపొందించిన కిరీటాన్ని అందించడం ఆలయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సమయంలో ఈ కానుక సమర్పణ జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుర్మినాయుడు, పద్మావతమ్మ దంపతుల కుమారుడు కె. దుర్గా శ్రీనివాస్ ఈ స్వర్ణ కిరీటాన్ని విరాళంగా అందించారు. సుమారు 494 గ్రాముల స్వచ్ఛమైన బంగారంతో దీనిని తయారు చేయించినట్లు వివరాలు వెల్లడయ్యాయి. కిరీటానికి ప్రత్యేక ఆకర్షణ తీసుకొచ్చేలా వివిధ రంగుల రత్నాలను పొదిగారు. ఎరుపు, నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో మెరిసే నవరత్నాలతో కిరీటాన్ని అలంకరించారు. బంగారు పనితనం, రత్నాల అమరిక కలగలిపి కిరీటానికి ప్రత్యేక రూపాన్ని తీసుకొచ్చాయి. సుమారు రూ.75 లక్షల విలువ కలిగిన ఈ కానుకను అమ్మవారికి సమర్పించడం ద్వారా భక్తుడు తన మొక్కును నెరవేర్చుకున్నట్లు తెలిపారు.

# రాష్ట్రపతికి చేనేత కానుకలు



**విజయవాడ, అక్టోబర్ 15 రాజధాని వాయిస్: :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయవాడలో కలుసుకోవడం ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దర్శనానికి, మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించే జాతీయ సరస్ మేళాకు రాష్ట్రపతి విచ్చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంప్రదాయాలు, కళాకారుల నైపుణ్యాన్ని ప్రతిబింబించే ప్రత్యేక కానుకలను రాష్ట్రపతికి అందజేశారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడంతో పాటు, స్థానిక కళాకారుల ప్రతిభకు గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కానుకలను అందించినట్లు లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

రాష్ట్రపతికి నారా లోకేశ్ మంగళగిరి చేనేత చీరను బహూకరించారు. మంగళగిరి చీరలు వాటి ప్రత్యేకమైన నేయు విధానం, నాణ్యత, సంప్రదాయ రూపకల్పనతో ప్రసిద్ధి చెందాయి. ఈ వస్త్రాల తయారీలో చేనేత కార్మికులు చూపించే నైపుణ్యం, శ్రమ ప్రతిబింబిస్తాయి. తరతరాలుగా కొనసాగుతున్న మంగళగిరి చేనేత సంప్రదాయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఈ రంగానికి ప్రోత్సాహాన్నిస్తుంది. స్థానికంగా తయారయ్యే చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం లభిస్తే కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, సంప్రదాయ నైపుణ్యాలను భావితరాలకు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఏటికొప్పాక హస్తకళా సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బొమ్మలను కూడా రాష్ట్రపతికి అందించారు. ఏటికొప్పాక బొమ్మలు వాటి ప్రత్యేక తయారీ పద్ధతి, ఆకర్షణీయమైన రంగులు, సంప్రదాయ రూపకల్పనతో ప్రత్యేకతను చాటుకుంటాయి.

# మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది

మాట్లాడుతూ, దసరా శరన్నవరాత్రుల సమయంలో విజయవాడలో జాతీయ సరస్ మేళా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఢిల్లీ తర్వాత ఈ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించేందుకు అంగీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ కుటుంబంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించిన ఆమె జీవితం మహిళలందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పట్టుదల, కృషి ఉంటే మహిళలు ఎంతటి ఉన్నత స్థానాలనైనా చేరుకోగలరని ద్రౌపది ముర్ము తన ప్రస్థానం ద్వారా నిరూపించారని అన్నారు. మహిళల్లోని సామర్థ్యాన్ని వెలికితీసి, వారికి అభివృద్ధి అవకాశాలు కల్పించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. జాతీయ సరస్ మేళాలో ఏర్పాటు చేసిన 650 ప్రదర్శన శాలలు గ్రామీణ మహిళల నైపుణ్యానికి, సృజనాత్మకతకు నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే హస్తకళా వస్తువులు, ఆహార పదార్థాలు, ఇతర గ్రామీణ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు, కొనుగోలుదారులను నేరుగా చేరుకునే అవకాశాన్ని ఈ మేళా అందిస్తుందని తెలిపారు. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, దాని ప్రభావం రాష్ట్రం, దేశ పురోగతిపైనా ఉంటుందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు పెద్ద మార్కెట్లలోకి ప్రవేశించి, ప్రముఖ జాతీయ ఉత్పత్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ప్రారంభించిన స్వయం సహాయక సంఘాల ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా విస్తరించడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థిక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం చేయకుండా, ఉత్పత్తి, మార్కెటింగ్, వ్యాపార నిర్వహణ రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు సంబంధించిన గణాంకాలను ప్రస్తావిస్తూ, వాటి వ్యాపార పరిమాణం మరింత పెరగాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలను విజయవంతమైన పారిశ్రామిక సంస్థలుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



చేశారు. రాబోయే రోజుల్లో పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే తన ఆకాంక్షగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశవ్యాప్తంగా మహిళలు సహా ప్రజలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నారని ప్రస్తావించారు. గ్రామీణ మహిళలకు శిక్షణ, ఆర్థిక సహాయం, మార్కెట్ అనుసంధానం కల్పిస్తే వారు స్వతంత్రంగా వ్యాపారాలు నిర్వహించగలరని వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కె. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు, వారి ఉత్పత్తులకు విస్తృత గుర్తింపు కల్పించేందుకు జాతీయ సరస్ మేళా దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇక జగన్ చంచల్‌గూడ జైలుకే: వర్ల రామయ్య



**అమరావతి, అక్టోబర్ 15 రాజధాని వాయిస్: :** అక్రమాస్తుల కేసుల రోజు వారీ విచారణ, మద్యం కుంభకోణం, వివేకా హత్య కేసు దర్యాప్తు వేగవంతం కావడంతో వైకాపా అధినేత జగన్‌కు ఇక చంచల్‌గూడ జైలే గతి అని తెదేపా ఎమ్మెల్సీ వర్ల రామయ్య అన్నారు. అవినీతి కేసులు, హత్యా రాజకీయాలతో ఆయన భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. "తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సీబీఐ తేల్చిచెప్పింది. ఆ కేసుల్లో 16 నెలలు రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్నారు" అని వర్ల విమర్శించారు.

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు
- రాజకీయ పార్టీల సహకారం కోరిన కలెక్టర్
- హరేంధిర ప్రసాద్ కీలక విజ్ఞప్తి
- ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సన్నద్ధత



**కాకినాడ అక్టోబర్ 15 రాజధాని వాయిస్: :** జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయడంతో పాటు, ప్రతి దశలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల ఎంపిక ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన విధివిధానాలపై ప్రజలకు అవసరమైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం అత్యంత అవసరమని హరేంధిర ప్రసాద్ అన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి పార్టీ, అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రచార కార్యక్రమాలు, నామినేషన్ల దాఖలు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల మధ్య సమన్వయం, అధికారులకు సహకారం ఉండటం వల్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సూచనలు అందించి, విధుల నిర్వహణపై అవగాహన కల్పించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా అన్ని వర్గాలు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను గౌరవిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి దశలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు.

# ఎన్నికలపై వైసీపీ నేతల సమాలోచన



